

బక్క రవీందర్
ఎడిటర్
సెల్: 8501919707


తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 131 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ మంగళవారం 10-12-2024 వెల: 5/రూ -




## చరిత్ర తెలియని దద్దమ్మలు

### కాంగ్రెస్ సన్నాసులతో అప్రమత్తంగా ఉండాలి

ఏ పథకమూ అమలు చేయకుండానే విజయోత్సవాలా?

ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. బీఆర్ఎస్‌దే గెలుపు

420 హామీలపై పోరాటాలకు సిద్ధం కావాలి

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

మేడ్చల్/దుండిగల్: రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, 90 నుంచి 100 సీట్లు గెలుస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. సోమవారం గండిమైసమ్మలో నిర్మించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగించారు. రుణ మాఫీ చేసినట్లు గొప్పలు చెప్పిన రేవంత్‌రెడ్డి మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో ఒక్కరికీ రుణమాఫీ ఎందుకు కాలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ సభలో ప్రసంగిస్తున్న సమయంలో రుణ మాఫీకి సంబంధించిన పలు పత్రాలను బాధిత రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు.

## ప్రతి ఇంట్లోని కన్న తల్లిలా

# తెలంగాణ తల్లి




తెలంగాణ సంస్కృతికి రూపమైన బహుజన తల్లి

మేధావులు, ఉద్యమకారుల అభిప్రాయం మేరకే

గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు

9మంది ఉద్యమకారులకు రూ.కోటి, 300 గజాలు

అసెంబ్లీ, విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్

రాష్ట్ర వేడుకగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం

మండల స్థాయి వరకు 'డిసెంబరు 9' పండుగ

తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే ప్రతి ఇంట్లోని కన్నతల్లిని చూసిన భావన కలుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరికీ అమ్మను చూసిన భావన కలిగేలా విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, అస్తిత్వం ఉట్టిపడేలా బహుజనుల తెలంగాణ తల్లిగా రూపొందించామన్నారు.

2లో



## ఈ సమావేశాల్లోనే జమిలి

### బిల్లును ప్రవేశపెట్టనున్న కేంద్రం

### జేపీసీకి సిఫార్సు చేసే అవకాశం!

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లును ప్రస్తుత శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సమాయత్తమవుతున్నది. ఈ మేరకు కసరత్తు చేస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. బిల్లును సభలో ప్రవేశపెట్టిన తర్వాత విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి(జేపీసీ) సిఫార్సు చేసే అవకాశం ఉన్నట్టు తెలిపాయి. ఈ బిల్లుపై చర్చించేందుకు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల స్పీకర్లనూ ఆహ్వానించనున్నట్టు సమాచారం.

2లో



2లో

## నాగబాబుకు రాష్ట్ర మంత్రి పదవి

సానా, బీద పేర్లు ఖరారు

టీడీపీ రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపిక చేసిన చంద్రబాబు

పార్టీలో సీనియర్లకు దక్కని గౌరవం

గల్లా జయదేవ్, కంభంపాటి, యనమలకు షాక్

డీల్ ప్రకారం బీదకు.. డబ్బు బలం ఉండడంతో సానాకు ఛాన్స్

ఎంపిక తీరుపై టీడీపీలో అసంతృప్తి

మూడో స్థానానికి బీజేపీ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

న్యూఢిల్లీ: టీడీపీ రాజ్యసభ అభ్యర్థులుగా వ్యాపారవేత్తలు సానా సతీష్, బీద మస్తానరావు పేర్లను చంద్రబాబు ఎట్టకేలకు సోమవారం ఖరారు చేశారు. ఎన్డీయే కూటమి తరఫున మూడో స్థానాన్ని బీజేపీ కూడా తన అభ్యర్థిగా ఆర్. కృష్ణయ్యను ప్రకటించింది. రాజ్యసభ అభ్యర్థులుగా ఖరారైన ఈ ముగ్గురూ మంగళవారం నామినేషన్లు దాఖలు చేయనున్నారు. వాస్తవానికి.. ఈ మూడు స్థానాలు అంతకుముందు వైఎస్సార్‌సీపీకి చెందినవే.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ తరఫున రాజ్యసభ సభ్యులుగా ఉన్న బీద మస్తానరావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్. కృష్ణయ్యలను ప్రలోభాలతో రాజీనామా చేయించారు.

## మనోజ్ ఆధీనంలోకి

# 'మంచు టౌన్'!

బౌన్సర్ల సాయంతో జల్‌పల్లిలోని ఫామ్‌హౌస్ స్వాధీనం

మధ్యాహ్నం సోదరుడితో మంచు లక్ష్మి చర్చలు

రాత్రి పహడీషరీఫ్ పోలీసుస్టేషన్‌కు వెళ్లిన మనోజ్

తనకు, తన భార్యకు, పిల్లలకు ముప్పు ఉందని ఫిర్యాదు

మోహన్‌బాబుపై 329, 351, 115 సెక్షన్ల కింద కేసు నమోదు

కొద్దిసేపటికే మనోజ్, మౌనికపై వాట్సాప్ ద్వారా మోహన్‌బాబు ఫిర్యాదు

తన భద్రత, ఆస్తుల విషయంలో భయపడుతున్నానని వెల్లడి

2లో



హైదరాబాద్: సినీ నటుడు మంచు మోహన్‌బాబు కుటుంబంలో రేగిన కలకలానికి సంబంధించి సోమవారం కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్ శివార్లలోని జల్‌పల్లిలో ఉన్న ఆయన ఫామ్‌హౌస్ 'మంచు టౌన్'ను ఆయన కుమారుడు మంచు మనోజ్ స్వాధీనం చేసుకున్నా రు.



## దేశాన్ని అస్థిరపర్చే కుట్ర!

బీజేపీ అధ్యక్షుడు నడ్డా ఆరోపణలు

తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

రాజ్యసభలో ఇద్దరి మధ్య మాటల యుద్ధం

# దేశాన్ని అస్థిరపర్చే కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)




న్యూఢిల్లీ: పార్లమెంట్ సమావేశాల్లో అదానీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబడుతున్న నేపథ్యంలో అధికార బీజేపీకి 'జార్జ్ సోరోస్' అస్త్రం దొరికింది. అమెరికన్-హంగేరియన్ వ్యాపారవేత్త జార్జ్ సోరోస్ ఫౌండేషన్ నిధులు సమకూరుస్తున్న సంస్థతో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి సంబంధాలు ఉన్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ అంశంపై పార్లమెంటులో చర్చించాలనే డిమాండ్‌ను తెరపైకి తెచ్చింది. బీజేపీ ఆరోపణలపై సోమవారం రాజ్యసభలో గందరగోళం నెలకొంది. కేంద్ర మంత్రి జేపీ నడ్డాబీ రాజ్యసభలో ప్రతిపక్ష నేత ఖర్గే మధ్య మాటల యుద్ధం నడిచింది. కాంగ్రెస్ పార్టీ విదేశీ శక్తుల చేతుల్లో 'సాధనం'గా వ్యవహరిస్తోందని నడ్డా ఆరోపించారు. సోరోసతో కాంగ్రెసకు సంబంధాలు ఉన్నాయని, భారత్‌ను అస్థిరపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దీనిపై ఖర్గే తీవ్రంగా స్పందించారు. నడ్డా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. సమస్యల నుంచి ప్రజల నుంచి దృష్టి మరల్చేందుకే బీజేపీ నిరాధార ఆరోపణలు చేస్తోందన్నారు. ఈ క్రమంలో నడ్డా, ఖర్గేలను తన చాంబర్‌కు రావాలని ధన్‌ఖడ్ ఆదేశించారు. విపక్ష పార్టీల ఎంపీలు తాము లేవనెత్తిన అంశాలపై చర్చించాలని పట్టుబట్టడంతో సభ వాయిదాల పర్వంలో నడిచింది. రెండోసారి వాయిదా అనంతరం సభ తిరిగి ప్రారంభమైన తర్వాత నడ్డా మాట్లాడుతూ.. ఫోరమ్ ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా ఫసిఫిక్ ఫౌండేషన్‌కు సోరోస్ సంస్థ నిధులు సమకూరుస్తోందన్నారు. ఆ ఫౌండేషన్‌కు సోనియా సహ అధ్యక్షురాలిగా ఉన్నారని చెప్పారు. ఇది చాలా తీవ్రమైన అంశమన్నారు. 'ఇది భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది. జాతీయ భద్రతపై ఆందోళనను పెంచుతోంది. దేశ భద్రతతో కాంగ్రెస్ ఆటలు ఆడుకుంటోంది. అందుకే ఈ అంశంపై చర్చించాలని కోరుకుంటున్నాం' అని పేర్కొన్నారు. దీంతో సోనియా, సోరోస్ సంస్థ సంబంధాలపై వెంటనే చర్చ చేపట్టాలని కోరుతూ బీజేపీ ఎంపీలు నినాదాలు చేశారు. బీజేపీ సభ్యుల డిమాండ్‌పై కాంగ్రెస్ ఎంపీలు ఖర్గే, జైరాం రమేశ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని లేవనెత్తేందుకు బీజేపీ ఎంపీలను ఎలా అనుమతించారని చైర్మన్‌ను అడిగారు. సభలో లేని వ్యక్తి గురించి మాట్లాడడం వారి ప్రతిష్ఠను దిగజార్చడమేనన్నారు. చైర్మన్ ధన్‌ఖడ్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రిజిజు మాట్లాడుతూ.. సోనియా-సోరోస్ మధ్య సంబం?ధాలు దేశ భద్రతకు ఆందోళనకరమన్నారు. కాగా,సభలో చైర్మన్ ధన్‌ఖడ్, కాంగ్రెస్ ఎంపీ జైరాంరమేశ్ మధ్య వాగ్వాదం జరిగింది. చైర్మన్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని రమేశ్ ఆరోపించారు. గందరగోళ పరిస్థితులతో చైర్మన్ సభను మంగళవారానికి వాయిదా వేశారు.


## ఈ సమావేశాల్లోనే జమిలి

కాగా, జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై కేంద్ర ప్రభుత్వం నియమించిన రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇప్పటికే నివేదిక సమర్పించిన సంగతి తెలిసిందే.లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని, ఆ తర్వాత 100 రోజులకు అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని కోవింద్ కమిటీ సిఫార్సు చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సెప్టెంబర్‌లో 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్టు అప్పుడే ప్రచారం జరిగింది. అయితే, పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు బిల్లుపై ఏకాభిప్రాయ సాధన కోసం కేంద్రం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రతిపక్ష పార్టీలతో చర్చలు జరిపే బాధ్యతలను ప్రభుత్వం కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అర్జున్‌రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజుకు అప్పగించింది. తమ పట్ల వివక్షా వైఖరిని ప్రదర్శిస్తున్న రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు యోచిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన తీర్మానంపై 50 మంది ప్రతిపక్ష ఎంపీలు సంతకం చేసినట్టు ఆ వర్గాలు సోమవారం తెలిపాయి. రాజ్యసభ నుంచి తాము తరచు వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి చైర్మన్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు చైర్మన్ తగినంత సమయాన్ని కేటాయించడం లేదని వారు భావిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి.రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు లేచి నిలబడినపుడు చైర్మన్ ఆయనకు అవకాశం ఇవ్వాలని, కాని కాంగ్రెస్ అధ్యక్షుడు, సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే లేచి నిలబడగానే మైక్రోఫోన్‌ను చైర్మన్ తరచు కట్ చేస్తున్నారని విపక్ష ఎంపీలు వాదిస్తున్నారు. పార్లమెంటరీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం సభ నడవాలని, కాని తాము ఫిర్యాదు చేసిన ప్రతిసారి తమను ఛాంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసేందుకు చైర్మన్ ప్రయత్నిస్తున్నారే తప్ప నిబంధనలను పాటించాలని భావించడం లేదని సీనియర్ ప్రతిపక్ష నాయకుడు ఒకరు తెలిపారు. చైర్మన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన పక్షంలో భారత పార్లమెంటరీ చరిత్రలోనే ఇది మొదటిసారి అవుతుంది.

మెరికన్ బిలియనీర్ జార్జ్ సోరోస్‌తో కాంగ్రెస్‌కు సంబంధాలు ఉన్నాయని బీజేపీ చేసిన ఆరోపణలు పార్లమెంటు ఉభయసభలను కుదిపేశాయి. సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి జార్జ్ సోరోస్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబేపై ప్రివిలేజ్ మోషన్ కోసం కాంగ్రెస్ సభ్యులు నోటీసు ఇచ్చారు. బీజేపీ అబద్ధపు ఆరోపణలు చేస్తున్నదని, దూబేపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారు.

# ప్రతి ఇంట్లోని కన్న తల్లిలా తెలంగాణ తల్లి

(మొదటి పేజీ తరువాయి)



హైదరాబాద్: తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే ప్రతి ఇంట్లోని కన్నతల్లిని చూసిన భావన కలుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరికీ అమ్మను చూసిన భావన కలిగేలా విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, అస్తిత్వం ఉట్టిపడేలా బహుజనుల తెలంగాణ తల్లిగా రూపొందించామన్నారు. విగ్రహ రూపకల్పన సందర్భంలో రెండు అంశాలు ప్రస్తావనకు వచ్చాయని, దేవతలా ఉండాలా? సొంత మాతృమూర్తిలా ఉండాలా? అన్న చర్చ జరిగిందని పేర్కొన్నారు. దేవత గుడిలో ఉంటుందని, తల్లి ఇంట్లో ఉంటుందని, మనల్ని ఒడిలో పెట్టుకుని పెంచుతుందని గుర్తు చేశారు. పైగా అందుకే తల్లి రూపమే ఉండాలన్న అభిప్రాయాల మేరకు బహుజనుల తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని వెల్లడించారు. సోమవారం అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 10.30 గంటలకు సభ ప్రారంభం కాగానే.. స్పీకర్ ప్రసాద్‌కుమార్ అనుమతితో తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడారు. "తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన సందర్భంలో రెండు అంశాలు చర్చకు వచ్చాయి. విగ్రహం.. వజ్ర వైడూర్యాలు, కిరీటాలు, భుజకీర్తులతో దేవతలా ఉండాలా? లేక మనల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకునే మన అమ్మలా ఉండాలా? అనే ప్రస్తావన వచ్చింది. మేధావులు, ఉద్యమకారులు, కవులు, కళాకారులందరూ తెలంగాణ తల్లి విగ్రహం మన తల్లిలా ఉండాలని అభిప్రాయపడ్డారు. దేవత గుడిలో ఉంటుంది.. తల్లి మన ఇంట్లో ఉంటుంది. తల్లి ఒడిలోనే మనం పెరుగుతాం కాబట్టి.. తెలంగాణ తల్లి కావాలని చెప్పారు. తల్లి ప్రతిరూపాన్ని పెట్టుకోవాలని సూచించారు. ఆ మేరకే ప్రతి ఇంట్లో కన్న తల్లిని చూసినట్లుగా ఉండే విగ్రహాన్ని రూపొందించాం" అని సీఎం అన్నారు.

**మాతృమూర్తిలా రాష్ట్రాన్నిచ్చిన సోనియా**

ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోవడానికి ఈ తెలంగాణ సమాజం శక్తినంతా కూడదీసుకుని వీరోచితంగా పోరాటం చేసిందని సీఎం రేవంత్ అన్నారు. ఆ పోరాటాల్లో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు ప్రత్యేక భూమికను పోషించాయన్నారు. "ఉన్నత విద్య కోసం, తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తండాలు, గూడేలు, మారుమూల పల్లెల్లోని పేదలు, అత్యంత నిరుపేదలైన బహుజనులు తమ పిల్లలను ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలకు పంపించారు. కానీ, ఆ విద్యార్థులు చదువొక్కటే కాదు.. సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల పరిష్కారానికి కూడా పోరాటం చేయాలని భావించారు. లక్షలాది మంది విద్యార్థులు తెలంగాణ పోరాట బాట పట్టారు. వారి స్ఫూరితోనే తొలి దశ, మలి దశ ఉద్యమాలు సాగాయి. వివిధ కారణాల వల్ల ప్రత్యే రాష్ట్ర ఆకాంక్ష వాయిదా పడుతూ వచ్చినప్పుడు... చివరి రక్తపు బొట్టు వరకు, ఆఖరి శ్వాస వరకు, సమిధలైనా పర్వా లేదంటూ ఆనాడు యువత ఉద్యమానికి ముందుకొచ్చింది. శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య, ఇషాన్‌రెడ్డి... ఇలా ఎంతో మంది విద్యార్థులు ఉద్యమకారులు, ఆకాశంలో తారాజువ్వలై, రాష్ట్రం కోసం అమరులయ్యారు. అలాంటి సందర్భంలో సోనియాగాంధీ.. ఒక మాతృమూర్తిగా, రాజకీయ ఆలోచనలను పక్కనపెట్టి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి, ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి ఉదాత్తమైన నిర్ణయం తీసుకున్నారు. 2009 డిసెంబరు 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందంటూ ప్రకటన ఇప్పించారు.

## మనోజ్ ఆధీనంలోకి 'మంచు టౌన్'!

మనోజ్‌పై దాడి జరిగిందనే వార్తల నేపథ్యంలో ఆదివారం ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరిన మనోజ్.. సోమవారం ఉదయం డిశ్చార్జి అయ్యారు. వెంటనే బౌన్సర్లతో కలిసి వెళ్లి ఫామ్‌హౌస్‌ను స్వాధీనం చేసు కున్నారు. %ఆపై సోమవారం రాత్రి.. తనపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారంటూ పహాడీషరీఫ్ పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఇది జరిగిన గంటలోనే మోహన్‌బాబు వాట్సాప్ ద్వారా రాచ కొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబుకు ఫిర్యాదు పంపారు. అందులో తన కుమారుడు మనోజ్, అతని భార్య మౌనికపై చర్యలు తీసుకోవాలని కోరారు. అసాంఘిక శక్తుల నుంచి తన ప్రాణానికి, తన ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు.

**పోలీసులకు వైద్య పరీక్షల రికార్డులు**

బంజారాహిల్స్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన మనోజ్‌కు వైద్యులు సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే తది తర పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు రికార్డులు డిశ్చార్జి సమయంలో మనోజ్‌కు ఇచ్చారు. వాటిని మనోజ్ వెంటనే వాట్సాప్ ద్వారా పహాడీషరీఫ్ పోలీసులకు పంపారు. తొలుత తన ఇంటికి వెళ్లారు. తర్వాత కొందరు బౌన్సర్లతో కలిసి జల్‌పల్లిలోని మంచు టౌన్‌కు వెళ్లారు. వీరి వెంట కర్నూలు నుంచి వచ్చిన కొందరు భూమా మౌనిక అనుచురులు కూ డా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం దుబాయ్‌లో ఉ న్న మంచు విష్ణు సైతం కొందరు బౌన్సర్లను ఫామ్ హౌస్ వద్దకు పంపారు.ఇలా మనోజ్, విష్ణులకు సంబంధించిన దాదాపు 70 మంది బౌన్సర్లు అక్కడకు చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రస్తుతం ఈ ఫామ్‌హౌస్ చుట్టూ, గేట్ వద్ద కొందరు మహిళ బౌన్సర్లు కూడా పహారా కాస్తున్నారు. అయితే పహాడీషరీఫ్ పోలీసులతో ఫోన్‌లో మాట్లాడిన మనోజ్.. వారిలో బౌన్సర్లు లేరని చెప్పి నట్లు తెలిసింది. కాగా మనోజ్ ఇంట్లో ఉండగానే మధ్యాహ్నం మంచు టౌన్‌కు వచ్చిన మోహన్‌బాబు కుమార్తె మంచు లక్ష్మి గంటకు పైగా మనోజ్‌తో చర్చలు జరిపి వెళ్లారు. తర్వాత రాత్రి 7 గంటల ప్రాంతంలో మనోజ్ హఠాత్తుగా పహాడీషరీఫ్ పోలీసుస్టేషన్‌కు వచ్చారు. ఆదివారం ఉదయం తనపై పది మంది గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేశా రని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇచ్చారు. సీసీ కెమె రాల హార్డ్‌డిస్క్ మాయం అయిందని, దీని వెనుక కిరణ్, విజయ్ రెడ్డి అనేవారి పాత్ర ఉన్నట్లు అను మానాలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ గురవారెడ్డి మాట్లాడుతూ.. మనోజ తనపై ఎవరు, ఎందుకు దాడి చేశారో తెలియదని, తనకు, తన భార్యకు, పిల్లలకు ముప్పు ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు.



# చరిత్ర తెలియని దద్దమ్మలు

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఆయన స్పందిస్తూ ఒక్క ఘట్‌కేసర్ మండలంలోనే రుణమాఫీ అయ్యే రైతులు 1189 మంది ఉంటే ఒక్కరికీ కూడా రుణమాఫీ కాలేదని రికార్డులు చూపిస్తుంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రుణమాఫీ రైతులందరికీ చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ సన్నాసులకు ఇదొక్కటి సాక్ష్యం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు అమలు జరిగేలా ప్రజలకు మద్దతుగా ప్రజా పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రను తెలుసుకోలేని దద్దమ్మలు కాంగ్రెస్ సన్నాసుల పట్ల అప్రమత్తంగా ఉండకపోతే తెలంగాణను నిండా ముంచుతారన్నారు.

### ఏ ఎన్నిక వచ్చినా..

రాష్ట్రంలో ఎన్నిక ఏదైనా.. బీఆర్ఎస్‌దే గెలుపు ఉండేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇప్పటికే కాంగ్రెస్ సర్కారుపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఏ ఒక్క పథకం అమలు చేయకుండానే ప్రజాపాలన పేరిట విజయోత్సవాలను నిర్వహిస్తూ ప్రజా సంపదను దుర్వినియోగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే బూత్ స్థాయి నుంచి సభ్యత్వాలను చేస్తూ.. పూర్తిస్థాయిలో కమిటీలను వేసుకొని పార్టీకి పునర్వైభవాన్ని తీసుకొచ్చేలా నూతన ఒరవడికి శ్రీకారం చుడుతామన్నారు.



# నాగబాబుకు రాష్ట్ర మంత్రి పదవి

ఆర్థికంగా స్థితిమంతుడైన బీద మస్తానరావు రాజీనామా సమయంలోనే తిరిగి ఆ స్థానాన్ని తనకే కేటాయించేలా టీడీపీతో డీల్ కుదుర్చుకుని ఆ పార్టీలో చేరారు. కృష్ణయ్య సైతం మళ్లీ తనకే సీటు ఇచ్చే ఒప్పందంతో రాజీనామా చేసి బీజేపీలో చేరారు. తిరిగి సీట్లు ఇవ్వాలనే ఒప్పందం, భారీ ఆర్థిక లావాదేవీల నేపథ్యంలోనే వీరిద్దరికీ సోమవారం సీట్లను ఖరారుచేశారు.ఇక మోపిదేవి వెంకటరమణ రాజీనామా చేసిన స్థానాన్ని టీడీపీలో ప్రస్తుతం బలమైన లాబీయిస్టుగా ఉన్న సానా సతీష్కు కేటాయించారు. ఈయన గత ఎన్నికల్లో కాకినాడ ఎంపీ సీటు ఆశించినా దక్కలేదు. ఆయన చాలాకాలం నుంచి టీడీపీ, జనసేన పార్టీల కోసం పనిచేస్తూ భారీగా నిధులు సమకూరుస్తున్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి పదవిని కట్టబెట్టారు. ఇప్పుడు ఏకంగా రాజ్యసభ సీటు ఇచ్చారు.ఈ స్థానం కోసం మాజీ ఎంపీలు గల్లా జయదేవ్, కంభంపాటి రామ్మోహనరావులు తీవ్ర ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కలేదు. సానా సతీష్ లోకేశ్‌కి అత్యంత సన్నిహితుడిగా మారడం, పార్టీలో ఇప్పుడాయన చెప్పిన మాటే నడుస్తుండడంతో ఆయనకే రాజ్యసభ అవకాశం దక్కింది. పార్టీలో ఎంతోమంది సీనియర్లు, ముఖ్యులు ఉండగా వారందరినీ పక్కనపెట్టి లాబీయిస్టులుగా ఉన్న వీరిద్దరికీ పదవులివ్వడం టీడీపీలో చర్చనీయాంశంగా మారింది.

**నాగబాబుకు మంత్రి పదవి..**

నిజానికి.. ఈ మూడు స్థానాల్లో ఒకదాన్ని ఆశించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సోదరుడు నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేందుకు చంద్రబాబు అంగీకరించి ఆ మేరకు ప్రకటన చేశారు. ఖాళీ అయిన మూడు స్థానాల్లో రెండింటిని టీడీపీ తీసుకోగా ఒకదాన్ని బీజేపీకి కేటాయించడంతో జనసేనకు అవకాశం లేకుండాపోయింది.

## మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు క్యాంప్ కార్యాలయంలో

# తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ,

### జిన్నారం మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జింక గణేష్

### గుమ్మడిదల్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ చందర్ గుప్త

### ఘనంగా నిర్వహించడం జరిగింది





**సంగారెడ్డి జిల్లా/పటాన్చెరు బ్యూరో డిసెంబర్ 9(డైలీ రిపోర్ట్):** మెదక్ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ క్యాంప్ ఆఫీస్ లో తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నీలం మధు ముదిరాజ్ తో సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరి గుంతం కృష్ణ మరియు జిన్నారం మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జింక గణేష్ గుమ్మడిదల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామచందర్ సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ నీలం మధు ముదిరాజ్ క్యాంప్ ఆఫీసులో తెలంగాణ తల్లి అయినటువంటి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నీలం మదన్న తో సెలబ్రేషన్ చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అదే విధంగా నా మిత్రులు నూతనంగా ఎన్నికైన జిన్నారం మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా జింక గణేష్ అందేవిధంగా గుమ్మడిదల మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా భారీ మెజార్టీతో గెలుపొందిన రామచంద్ర కు శుభాకాంక్షలు అభినందనలు నీలం మధు తెలియజేసినందుకు చాలా సంతోషమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఫారుక్ నర్సింలు తరుణ్ వివిధ జిల్లాల నాయకులు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఏపీలో 36 కేంద్రీయ విద్యాలయాలు, 15 జవహర్ నవోదయ విద్యాలయాలు పనిచేస్తున్నాయి

### కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి వెల్లడి.

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా బదులిచ్చిన కేంద్ర మంత్రి.



**ఢిల్లీ/ ఏలూరు, డిసెంబరు 9:(డైలీ రిపోర్ట్):** కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కెవిఎస్) సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా 8 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందాయని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 36 కేంద్రీయ విద్యాలయాలు, 15 జవహర్ నవోదయ విద్యాలయాలతో సహా దేశవ్యాప్తంగా 1253 కేంద్రీయ విద్యాలయాలు, 653 నవోదయ విద్యాలయాలు పనిచేస్తున్నాయని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి ప్రకటించారు.కేంద్రీయ విద్యాలయాలు (కెవి), జవహర్ నవోదయ విద్యాలయాలు (జెఎన్‌వి) ఏపీతో పాటు దేశవ్యాప్తంగా ఎన్ని పనిచేస్తున్నాయని, కొత్తగా ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో సోమవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లికిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.రక్షణ, పారా–మిలటరీ సిబ్బంది, సెంట్రల్ అటానమస్ బాడీలు, సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్‌లు (PSU\T), సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ (IHL)తో సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల విద్యా అవసరాలు తీర్చడానికి కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని మంత్రి బదులిచ్చారు.నవోదయ విద్యాలయ పథకంలో భాగంగా దేశంలోని ప్రతి జిల్లాలో ఒక నవోదయ విద్యాలయాన్ని ప్రారంభించాలని భావిస్తున్నామని, వంద శాతం పట్టణ జనాభా ఉన్న ఆరు జిల్లాలు కాకుండా, ఈ పథకాన్ని ఆమోదించిన రాష్ట్రాలు, అన్ని జిల్లాలు (31.05.2014 నాటికి) ఈ పథకం పరిధిలోకి వచ్చాయని, కొత్తగా నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయడం కూడా నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, శాశ్వత భవనాల నిర్మించడానికి అవసరమైన భూమి సేకరణ, తాత్కాలిక అద్దె భవనాలు, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సుముఖతపై విద్యాలయ ఏర్పాటు ప్రక్రియ ఆధారపడి ఉంటుందని మంత్రి తెలిపారు.జవహర్ నవోదయ విద్యాలయాలు దేశవ్యాప్తంగా ఆరు జిల్లాల్లో ఏర్పాటు చేయలేదని, వాటిలో సెంట్రల్ ఢిల్లీ (NCT ఆఫ్ ఢిల్లీ), న్యూఢిల్లీ (NCT ఆఫ్ ఢిల్లీ), ముంబై (మహారాష్ట్ర), ముంబై సబ్–అర్బన్ (మహారాష్ట్ర), హైదరాబాద్ (తెలంగాణ), కోల్‌కతాలో (పశ్చిమ బెంగాల్) ఉన్నాయని, తమిళనాడు రాష్ట్రంలోని 38 జిల్లాల్లో ఇంకా నవోదయ విద్యాలయ పథకాన్ని ఆమోదించలేదని మంత్రి పేర్కొన్నారు.



జె ఎన్ ఏఫ్ ఏ యూ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ గా నియతులైన తెలంగాణ తల్లి రూప శిల్పి ఆచార్య గంగాధర్ గంగపుత్రకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి రాజేష్ ఖన్నా గంగపుత్ర

**హైదరాబాద్ ,డిసెంబర్ 09(డైలీ రిపోర్ట్):** హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ లో గల జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ భాద్యతలు స్వీకరించిన తెలంగాణ తల్లి రూప శిల్పి ఆచార్య తోపారం గంగాధర్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ తెలంగాణ తల్లి రూప శిల్పి నిరుపేద గంగపుత్ర కులములో జన్మించిన ఆచార్య టి గంగాధర్ ను వర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ గంగపుత్ర సంఘము తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో ఆచార్య గంగాధర్ గంగపుత్ర నిరుపేద గంగపుత్ర విద్యార్థుల విద్యా వికాసానికి కృషి చేస్తూ మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## దురాశకుపోతే నష్టపోవడం ఖాయం

### నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్



**పటాన్ చెరువు, డిసెంబర్ 09(డైలీ రిపోర్ట్):** సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని నవభారత్ నిర్మాన్ యువసేన అద్యక్షుడు మెట్టుశ్రీధర్ ఒక ప్రకటణలో కోరారు కరోణాలాంటి ప్రాణాంతక వైరస్ తో ప్రపంచం పోరాడి గెలిచినా సైబర్ నేరగాల్లతో ఒడిపోతున్నామని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు అనవసరమైన లింకులపై క్లిక్ చేయవద్దని మరియి అత్యశకు పోవడం వల్ల కూడా అనేకమంది ప్రజలు తమ డబ్బుని సైబర్ నేరగాల్ల చేతుల్లో మోసపొయి పోగుట్టుకుంటున్నారని నిరక్షరాస్యులకంటే అక్షరాస్యులు ఎక్కువగా మోసపొవడం భాధకరమని మెట్టుశ్రీధర్ అన్నారు అపరిచిత వ్యక్తులనుండి మెసేజులు ఫోన్ కాల్సు వచ్చినా లింకులు వచ్చినా అప్రమత్తంగా ఉండాలని అవగాహణ మరియు జాగ్రత్తతో ని వీటిని నివారించగలమని ప్రతీ ఒక్కరు సైబర్ మోసాలపట్ల అవగాహణ పెంచుకుని ఇతరులకు అవగాహన కల్పించాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది.

## విద్యుత్ ఇండ్ల పాత బకాయిలు చెల్లించకుంటే లెట్ ఫెనల్టి చార్జెస్ తప్పదు

### విద్యుత్ శాఖ డీఈ సురేందర్ రెడ్డి

**సంగారెడ్డి ,డిసెంబర్09 (డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత ఇంటి విద్యుత్తు సరఫరా హర్షించదగ్గ విషయం అయినప్పటికీ ప్రభుత్వం గతంలో నీ ఇంటి విద్యుత్తు బకాయాలు కొందరు లబ్ధిదారులు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని లేనిచో వారికి లెట్ ఫెనాల్టి చార్జెస్ పర్తుందని సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ డీఈ సురేందర్ రెడ్డి తెలిపారు



# జాతర సమీపిస్తున్న రోడ్ల పరిశుభ్రత ఏది



## వెలగని ఎల్ఈడి బల్బులు



**జోగులాంబ గద్వాల్ జిల్లా డిసెంబర్ 09:(డైలీ రిపోర్ట్):** నడిగడ్డ లోని ప్రసిద్ధమైన మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా గ్రామ రోడ్లు అపరిశుభ్రంగా నెలకొని ఎక్కడ చెత్త అక్కడ ఉంది. ముఖ్యంగా మెయిన్ రోడ్డు పరిశుభ్రత లేకపోవడంతో చెత్తాచెదారంతో నిండి ఉంది. దేవాలయానికి వెళ్లే ముఖ్య రహదారుల పరిస్థితి గుంతల మయంగా మారు వాహనదారులకు ఇబ్బంది నెలకొంది. దేవాలయానికి వెళ్ళే రహదారులు సెంట్రల్ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయగా వాటిలో ఒక బలుపు కూడా వెలగడం లేదని తెలిసింది. గతంలో సర్పంచులు ప్రతిష్టకు భంగం కలగకుండా జాతరను విజయవంతంగా నడిపించేందుకు రహదారులు త్రాగునీరు లైట్లు పరిశుభ్రత తగు చర్యలు తీసుకొని విజయవంతం చేశారు. కానీ సర్పంచులు లేనందున ప్రత్యేక అధికారి గ్రామ కార్యదర్శి లే బాధ్యత నిర్వహించాల్సి ఉంటుంది. కానీ వారి అడ్రస్ లేదని జాతరలో దుకాణాలకు కనీసం బార్డర్ చేయాల్సి ఉండగా ఎక్కడపడితే అక్కడ దుకాణాలు వేయడంతో జాతరలో భక్తులు ఇబ్బంది పడాల్సి వస్తుందని పలువురు సూచిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని రోడ్లు, పరిశుభ్రత, త్రాగునీరు, లైట్లు తదితర వాటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



# ప్రజావాణి కార్యక్రమానికి 74 ఫిర్యాదులు



**సంగారెడ్డి,డిసెంబర్ 09 :(డైలీ రిపోర్ట్):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 74 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలనుఅదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి ఆర్ ఓ పద్మజ రాణి, ఆర్డీఓ రవీంధర్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్ళండి

**తెలంగాణ యూత్ కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలలో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గం నుండి గెలుపొందిన కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం జగ్గారెడ్డి**

**(టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్)**





**సంగారెడ్డి ,డిసెంబర్ 09(డైలీ రిపోర్ట్):** తెలంగాణ యూత్ కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలలో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గం నుండి గెలుపొందిన కంది మండల్ ప్రెసిడెంట్ కె.ప్రవీణ్ కుమార్, సంగారెడ్డి మండల్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ కుంచల పాండు, సదాశివపేట్ మండల్ ప్రెసిడెంట్ మొహమ్మద్ సాజిద్, సెక్రటరీ మహమ్మద్ ముఖరం , కొండాపూర్ మండల్ వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ సోమవారం నాడు జగ్గారెడ్డి ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా జగ్గారెడ్డి అభినందించడం జరిగింది. రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్ బలోపతం చేయాలని యువకులు పార్టీ కార్యక్రమంలో ముందుండాలని ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని గెలుపొందిన అభ్యర్థులకి చెబుతూ అభినందించడం జరిగింది.

# సంగారెడ్డి లో టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యం లో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు..

## జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసిన టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

## పోతరాజుల తో కలిసి నృత్యాలు చేసిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి బ్యూరో,డిసెంబర్ 09(డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు అన్ని వర్గాల సమక్షం లో ఘనంగా నిర్వహించాం రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే నాయకత్వం లో శాసన సభ ఎన్నికల సమయం లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ల అమలకు కట్టుబడి ఉన్నాం.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గారి మాటలు విశ్వసించి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి కట్టబెట్టారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఏడాది పూర్తయ్యింది.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం అయ్యింది. మరో హామీ రైతు రుణ మాఫీ సైతం దాదాపుగా పూర్తయ్యింది. ఐదువందల కే గ్యాస్ సిలెండర్, రెండు వందల యూనిట్ల విద్యుత్ హామీ సైతం అమలవుతోంది.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మాట ఇస్తే తప్ప రు. అందుకు నిదర్శన మే తెలంగాణ ఏర్పాటు.ఒక రాష్ట్రం లో నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు హామీ నీ నిలబెట్టుకున్నారు.హామీల విషయం లో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు, ప్రజలెవరూ ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు. సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తాం..

# మహిళల పై జరిగిన దాడి ప్రభుత్వ దాడిగా తెలుపుతూ, మహిళను కొట్టిన పోలీసులపై చర్య తీసుకోవాలి:ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**నర్సాపూర్ ,డిసెంబర్ 09( డైలీ రిపోర్ట్):** ఆశా వర్కర్లు తమ డిమాండ్లను నెరవేర్చాలని దర్నా చేస్తున్న వారిని మహిళలని కూడా చూడకుండా మగ పోలీసులు దౌర్జనంగా దాడి చేసి ,అక్రమంగా అరెస్ట్ చేయడాని త్రీవంగా ఖండిస్తూ మహిళల పై జరిగిన దాడి ప్రభుత్వ దాడిగా తెలుపుతూ, మహిళను కొట్టిన పోలీసులపై చర్య తీసుకొవాలని, కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్ లకి ఇచ్చిన హామీలు వెంటనే తీర్చాలని డిమాండ్ చేస్తున్నాను .నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి.

# బాలల హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి



## జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి

**సంగారెడ్డి, డిసెంబర్ 09: (డైలీ రిపోర్ట్):** బాలల హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలనీ జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి అన్నారు . జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం భేటీ బచావో భేటీ పడవో గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ మాట్లాడుతూ, బాలల హక్కుల చట్టాలను అమలు చేయడం అత్యంత ప్రాముఖ్యమని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ, బాల్యవివాహాల నిరోధం, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలపై సమాజాన్ని ఇంకా చైతన్యవంతం చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. బాల బాలికల సమాన హక్కులపై అవగాహన కార్యక్రమాల ద్వారా బాలల భవిష్యత్తును కాపాడవలసిన అవసరం ఉందన్నారు .సమాజంలో వారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లను విస్తృత గా ప్రచారం కల్పించాలని అన్నారు . ప్రజలు సమస్యలకు ఎదురైనప్పుడు, అందుకు సంబంధిత సహాయం అందించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ శ్రీమతి ఆర్. స్వప్న, జిల్లా మహిళ సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సూర్యకాంత్, నరసింహ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో పథకాలు అమలు కావడం లేదు...

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రేవంత్ వచ్చి గోవిందా ...

## కాంగ్రెస్ వచ్చి గోవిందా ...అంటూ నినాదాలు చేశారు



**సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 09(డైలీ రిపోర్ట్):** తెలంగాణ భవన్ ముందు నిరసనలో పాల్గొన్న సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ఆదాని రేవంత్ భాయి భాయి.. అంటూ నినాదాలు.. తెలంగాణ తల్లి ముద్దురా ... కాంగ్రెస్ తల్లి వద్దురా అంటు నినాదాలు ...రేవంత్ అదాని భాయి భాయి ... అనే కరపత్రంతో నిరసన వ్యక్తం చేశారు...ఆదాని విషయంలో గల్లీ కాంగ్రెస్ ఒకలా ఢిల్లీ కాంగ్రెస్ ఒకల వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆరోపించారు... కాంగ్రెస్ పాలన వంద రోజుల్లోనే ప్రజలకు అర్థమైందని... అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో అసంతృప్తిగా ఉన్నారన్నారు...అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్.. ప్రభుత్వాన్ని హామీలు అమలయ్యేంతవరకు వేటాడుతామన్నారు...

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707